# శ్రావణ తగువు

బి. కామేశ్వరీకృష్ణ

ఆ సంవత్సరమే క్రొత్తగా పెళ్లయిన శారదకి శ్రావణ తగువు తెస్తారని ఘనంగా అనుకున్నారు. అప్పటికి పెళ్లయి రెండు నెలలే. అయినా శారద భర్త గోపాలాన్ని చక్కగా అర్థం చేసుకుంది. అందరికిమల్లే తన అత్తవారు కూడా శుద్ధో ముచ్చట తీరుస్తారని ముచ్చటపడింది.

శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీనోము, యింకా పదిరోజు లుందనగానే మామగారు వచ్చి కొత్తకోడలికి మనియార్డరు చేశారు. తను సంతోషించినా యింట్లో వాళ్ళెవ్వరూ హర్షించలేకపోయారు. కారణం, తనకేమీ పాలుపోలేదు. పక్కింటి పద్మకి తగువుతీసికొని భర్త, అత్తా మామా, అంతా వచ్చారు. తనకాపాటి అదృష్టం లేనందుకు లోలోపలే కుమిలిపోయింది. భర్తపై చెప్పరానంత కోపం వచ్చింది. మధ్య నెల్లాళ్ళు ఆషాడమాసం మూసుకు రావడంతో యిద్దరిమధ్య రాకపోకలు లేవు. అత్తగారి గడప అల్లుడు దాటరాదని, అత్తాకోడళ్ళు ఒకచోట వుండరాదని, ఆనవాయితీగా వస్తూన్న ఆచారాన్ని పాటించాలన్నారు అందరూను. ఆషాఢమాసంలో రానివారు యిప్పుడైనా ఎందుకు రాకూడదని కోపగించింది శారద.

కాలం కరటం ఎవరికోసమూ ఆగేది కాదు. నోములు పూర్తవగానే, అత్తవారి ఆజ్ఞననుసరించి, శారదను వారింట దిగవిడిచి వచ్చాడు తండ్రి.

"ఇంట్లో తగువుపెట్టుకుని వచ్చినదానిలా అలా వున్నావేం?" అన్నాడు వేళాకోళంగా గోపాలం. ఇంతకాలానికి కలుసుకున్నందుకిలా సముదాయించడం రుచించక, మాట్లాడలేదు శారద.

"అమ్మగారికి కోపం కాబోలు. వస్తారని తెలిసి సీమనుకి రాలేకపోయినందుకా!" అనునయించబోయాడు గోముగా.


"మాకోసం ఎవ్వరూ కష్టపడడం మాకిష్టం లేదు. నెలపైనుండీ కనిపించనివారు యినాడు కనికరించలేదే అని విచారమూ లేదు" అంది మూతి తిప్పుకుని క్రొత్తపెళ్ళికూతురు శారద. ఆ అలకలు, పలుకులు, అలవాటయిన గోపాలం తృప్తిగా నవ్వుకుని దగ్గరకు తీసుకొన్నాడు.

శారదవచ్చి వారంరోజులయింది. ఇల్లంతటికీ ఏదో మార్పు వచ్చినట్లు కలకలలాడుతోంది. అన్నివిధాల అనువైన పిల్లగనుక ఎవరినెలా తృప్తిపరచాలో గ్రహించి మసలుకుంటోంది.

ఆ వేళ భోజనాలయ్యాక అత్తాకోడళ్ళిద్దరూ కూర్చున్నారు. మాటపై మాటగా అత్తగారు ప్రస్తావించింది. "అబ్బాయికి మూడువందలు బోనస్ వచ్చింది. వంద తను తీసుకొని రెండూ నీకు పంపుతున్నాను పంపించాడా?" అని అడిగింది.


నిర్ఘాంతపోయి తెల్లపోయింది శారద. మనియార్డరూ లేదు, మంచిమాటా లేదు యీ నెల్లాళ్ళలోను. ఆ డబ్బు ఏం చేశాడో? తల్లికి తండ్రికి చెప్పి, తనకు పంపక ఆయనే వాడుకున్నారో, ఎక్కడయినా దాచుకున్నారో, తెలియక తికమకపడింది శారద మనస్సు. తన తికమక అత్తగారు గ్రహించి యింకో ప్రశ్న వేయకుండా, "యిక్కడి కెలానూ వస్తానని పంపలేదు కాబోలు. నాకు అందలేదండీ" అంది తొణుకు బెణుకూ లేకుండా. కోడలిపై నమ్మకం కుదరలేదు అత్తగారికి.

[63-వ పేజీ తరువాయి]



గోపాలం తృప్తిగా నవ్వుకుని దగ్గరకు తీసుకున్నాడు.

## ... నుడికట్టు 15.



### ఆధారాలు

**అడ్డము**

1. ఇది చెల్లించితే నిర్వ్యాజం ఉచితము కాబోలు!

6 అస్మదీయము హ్రస్వమైన వివాదము

9 శ్రీ శ్రీ మరో ప్రపంచంలో విరామ మెరుగక మ్రోగేది

11. వర్ణ సంకరమైన రోముగయ ఈ వ్యాధి ఏర్పడడానికి తోడ్పడుతాయి.

14 డొంక తిరిగి జనసంఖ్యలో విష్ణువుకి సంబోధన.

16 నాటకాల కరపత్రాలలో ఎప్పటిలా నుండే నిబంధనలు

18 పెదవులు మూసి మూసి చిన్న నవ్వు నవ్వినందువల్ల పేదానికి విశేషణం కాబోలు.

19 పద్యాలలో గణాలు తప్పడాలు.

**నిలువు**

2 గూఢచారులలో తారకాబోలు!

3 మీరు చిరాకు పడడంలో నోటికి హితవుగా ఉంది

4 నిఘంటువులో తలకిందులైన సాధువు

5. మీచే దప్పికలో తోడేది.

7 గులాబీ రంగులో ఉండని గులాబీ అరవంలో మంచిది కాబోలు!

8 అద్దంలో ఎవరిని వారు ఇలా కలుసుకుంటారు

10 లంకలోని వాళ్ళంతా మాట్లాడేది.

12. దాచుకున్న పంచగల లోకము.

13 ప్రయోజనము చివరకు బహుదూరము

15 విలువలేనిది

17 పేరాన ధంగపాటులో గాడిద.

19 విసిరికొట్టడంలో దొరికే ధనం.

20. వికృతంగా మారిన శిఖ.

### 14-వ నుడికట్టుకు జవాబులు

| | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | 1 మ | 2 శి | షి | | 3 ఫ | 4 ర | 5 వా | |
| 6 ట | రు | వు | | 7 భా | | 8 వి | డు | 9 పు |
| 10 జా | గు | | 11 మా | ధ | 12 వి | | 13 క | ళ్ల |
| రు | | 14 ఖ | ని | | 15 నా | 16 వ | | ం |
| | 17 బా | జా | | | | 18 ల | త | |
| 19 ప | | 20 నా | 21 నా | | 22 పా | చి | | 23 క్రో |
| 24 సం | 25 త | | 26 రి | 27 పు | లు | | 28 ఆ | శ |
| 29 దు | ను | 30 ము | | ట్టె | | 31 చి | త్ర | ము |
| | 32 వృ | ర | ఫు | | 33 వి | త్తు | ము | |

# శ్రావణ తగువు

( 7 వ పేజీ తరువాయి)

"అప్పుడే చెప్పాడు పంపానని," అని నసిగింది ఆవిడ. సాయంత్రం భర్త యింటికి రాగానే తేల్చుకోవాలి ఎందుకొచ్చిన అబద్ధాలు, తన పేరుచెప్పి, యింకెవరికిచ్చారో! ఇంకెవరికియినా యిష్టముంటే యిచ్చుకోవచ్చు కాని, తన నెందుకు మధ్యలో యిరికించి అనుమానించడం. కోపం, ఉడుకుమోతు తనం మేళవించి ఉండిపోయింది శారద. భర్తపై మొదట్లో ఉండే అభిమానం ఆగ్రహంగా మారింది. తమాయించుకుని అతనొచ్చేవరకు మాట్లాడకుండా, మారుమాట లేకుండా, పైకి వచ్చే వింది శారద మనస్సు పరిపరివిధాల పరిగెడుతోంది. ఆలోచించిన కొద్దీ అనుమానం ఎక్కువవుతూంది గాని ఆధారం దొరకటం లేదు. మామూలుగా, సాయంత్రం యింటికి వచ్చాడు గోపాలం. రోజూ కన్న ఉల్లాసంగా వచ్చాడు చూడగానే, తనాతని సంతోషం పాడుచేస్తున్నానేమో అనుకుంది శారద. లేని నవ్వు, తెచ్చిపెట్టుకుని పేలవంగా నవ్వింది.

"అమ్మగారెలా వున్నారేం?" గోపా

"ఎలాగో వున్నాం లెండి!" అంది వ్యంగ్యంగా. ఏదో రభస జరిగిందేమో అనుకున్నాడు గోపాలం 'మౌనం శరణ్యం' అని ప్రక్కకి తప్పుకున్నాడు, నిశ్శబ్దం భరించలేక శారద

"కానిండి, రెండొందలు నాకు పంపానని ఎవరికిచ్చారు?" సూటిగా అడిగింది. క్షణం నిర్ఘాంత పోయాడు శారదకెలా తెలుసు?

"అమ్మ అడిగిందా?" ముద్దాయి ఎదురు ప్రశ్న

"కావలసినవాళ్ళెవరయినా చెబుతారు. మీ అవసరాలు తీర్చుకుందుకు నన్ను వినియోగించుకోవడం ఎందుకు? అసలేం చేశారో చెప్పండి," నిలదీసింది శారద. మాట్లాడక యింకోపనికుపక్రమించి తప్పించుకున్నాడు గోపాలం. శారద రెట్టించినా, గుచ్చిగుచ్చి అడిగినా సరిగా సమాధానం ఇవ్వలేదు. శారద మనస్సు విలవిలలాడింది. అత్తగారి హెచ్చరింపులూ, ఆయనగారి పరాకులు ఆమెనింకా కలవరపరిచాయి. నాలుగురోజులు భార్యభర్తలిద్దరూ తప్పించుకుని తిరుగసాగారు. తప్పు చేసిన వానిలా గోపాలం, అతన్ని పట్టుకుందుకుగాను శారదా ప్రయత్నిస్తున్నారే గాని, ఎప్పటి సంతోషం, సరదా లేదు.

ఆవేళ ఆదివారం. హఠాత్తుగా ఊడి పడ్డాడు శేఖరం పిడుగులేని వానలా. గోపా వచ్చిన అలుక అంతా విని ముసిముసిగా నవ్వుకున్నారు మిత్రులు లిద్దరూ. ప్రక్క గదిలో జపల్లుకుంటున్న తనకి వినిపించీ వినిపించనిమాటలు శ్రద్ధగా చెవులొగ్గి వినసాగింది శారద.

"ఎలా వుందిరా క్రొత్తజీవితం" శారద వినేలా అడిగాడు శేఖరం.

"తియ్యగా కారంగా వుంటోందిరా, కారంపాలే ఎక్కువ!" అని గోపాలం జవాబిచ్చాడు వళ్ళుమండింది శారదకి.

"కారం! శ్రావణ తగువేనా?" అని అడిగిన శేఖరానికి, ఔనని తలూపాడు గోపాలం శారదకి కుతూహలం పెరిగింది. కీలకం తెలుస్తున్నందుకు.

శారదని పిలిచి పరిచయం చేశాడు గోపాలం. శేఖరం లేచి నిల్చున్నాడు

"గోపాలానికి వచ్చిన బోనస్ మూడు వందలు నా అవసరానికి తీసుకున్నాను, కాదనలేక యిచ్చేశాడు మీ మనస్సు కష్టపెట్టాను క్షమించండి. ఇదిగో మీ శ్రావణ తగువు అంటూ మూడునోట్లూ అందించాడు శారదకి శేఖరం, సిగ్గుతో తలవంపుకుని గదిలోకి వచ్చి వాలింది శారద. శ్రావణ తగువు కివ్వలేక పోయినా, పతీపతుల తగువు తీర్చావురా! ఇవాలికి మూడు రోజులనుండి నిద్దర లేదు"అంటున్నాడు గోపాలం. అద్దంలో చూసి నవ్వుకుంది శారద. అందరి మనసుల